




# కరపత్రం

SINCE 2014

సోమవారం మే 26 2025 సంపుటి :0 సంచిక :223 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4


# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని





- మనకు హాని కలిగించే చర్యలతోనే సరి
- భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే
- పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి
- గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు

భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశిరచుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు- రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్- అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్-దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. పేజి 2లో

## పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా?: భట్టి విక్రమార్క



నాగర్‌కర్నూల్: భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రూ.12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించామన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా? అని ప్రశ్నించారు.

ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. "ఉద్యోగులకు రూ.10 వేల కోట్ల బకాయిలు ఉంటే రూ.8వేల కోట్లు చెల్లించాం. రాష్ట్రంలో ఇళ్లులేని కుటుంబం ఉండకూడదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రూ.5 లక్షలకు తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నాం." అని భట్టి విక్రమార్క అన్నారు.

## తెలంగాణలో వాతావరణ పరిస్థితిపై ఐఎండీ ప్రకటన

- రుతుపవనాల రాకతో రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణం చల్లబడింది
- తాజా పరిస్థితులపై భారత వాతావరణ శాఖ ప్రకటన విడుదల చేసింది.


## తెలంగాణలో వాతావరణ పరిస్థితిపై ఐఎండీ ప్రకటన






- రుతుపవనాల రాకతో రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణం చల్లబడింది
- తాజా పరిస్థితులపై భారత వాతావరణ శాఖ ప్రకటన విడుదల చేసింది.


## మూడో రోజు ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్..

### నేడు మరోసారి కేసీ వేణుగోపాల్‌తో భేటీ!

దిల్లీ: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ దిల్లీ పర్యటన మూడో రోజు కొనసాగుతోంది. ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ని వీరు కలిశారు. సుమారు గంట పాటు చర్చలు జరిపారు. పీసీసీ కార్యవర్గం కూర్పుపై చర్చించినట్లు సమాచారం. ఇవాళ మరోసారి కేసీ వేణుగోపాల్‌తో ఇరువురు నేతలు భేటీ కానున్నారు. అనంతరం రాహుల్ గాంధీని కలవనున్నారు. పీసీసీ కార్యవర్గ కూర్పుపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. పేజి 2లో






= పీసీసీలో నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు!

= వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్యే?

= దాదాపు కొలిక్కి వచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గం

హైదరాబాద్: రాష్ట్ర కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధమైంది. రేపు క్లారిటీ వస్తుందని అందరూ భావించారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిజీబిజీగా ఉండటంతో మంత్రి వర్గ విస్తరణ రేపు ఉండకపోవచ్చని తెలుస్తోంది. పీసీసీ కార్యవర్గంపై ఇప్పటికే ఒక క్లారిటీ ఉంది. పీసీసీ కార్యవర్గాన్ని ఫైనల్ చేసే అవకాశం ఉంది. ఢిల్లీలో రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ బిజీబిజీగా గడుపుతున్నారు. మంత్రివర్గ విస్తరణ, పార్టీ పదవులపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టి సారించింది. దీంతో రేవంత్, మహేశ్ కుమార్ వరుసగా కాంగ్రెస్ అగ్రనేతలతో భేటీ అవుతున్నారు. పేజి 2లో

## మళ్లీ కరోనా కలవరం.. ఢిల్లీలో 104 క్రియాశీల కేసులు.. మొదటిస్థానంలో కేరళ




## ఆర్మీ ఉద్యోగినంటూ సైబర్ మోసం.. రూ.1.30లక్షలు నష్టపోయిన మహిళ




## దిల్లీలో తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతల సభ



దిల్లీ : తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతల సభ దిల్లీలో జరిగింది. కులగణనపై రాహుల్ గాంధీకి అభినందనలు తెలుపుతూ ఈ సభను నిర్వహించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేసిన కులగణనను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు హాజరయ్యారు.

## ఒకట్రెండు రోజుల్లో టీపీసీసీ కార్యవర్గ ప్రకటన



ఒకట్రెండు రోజుల్లో టీపీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. 2లో

## జీహెచ్ఎంసీ కార్పొరేటర్‌పై కేసు నమోదు




జీడిమెట్ల: ఆర్థిక లావాదేవీల్లో జోక్యం చేసుకొని బెదిరించారంటూ జీహెచ్ఎంసీ పరిధిలోని సూరారం కార్పొరేటర్ సత్యనారాయణపై కేసు నమోదైంది. కోర్టు అనుమతితో ఆయనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఇల్లు అమ్మిన డబ్బులు ఇవ్వాలంటూ అంజన్ గౌడ్ అనే వ్యక్తిని కార్పొరేటర్ బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అంజన్ గౌడ్ మనస్తాపం చెంది ఆత్మహత్యకు యత్నించాడు. అంజన్ గౌడ్‌ను కాపాడిన పోలీసులు కార్పొరేటర్‌పై కేసు నమోదు చేశారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం మే 26 2025

# ఏ భాషనూ గుడ్డిగా వ్యతిరేకించవద్దు

నలిమెల భాస్కర్ తెలుగు నేల మీదనే కాదు దేశంలోనూ అరుదనిపించే విధంగా పద్నాలుగు భారతీయ భాషలు నేర్చారు. ఆయా భాషల్లో నుండి తెలుగు లోకి, తెలుగు నుండి కొన్ని భాషల్లోకి అనువాదాలు చేశారు. అనువాదంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని అందుకున్నారు. 1974 నుండి నేటి వరకు కవిత్వం, కథలు, నవలలు, అనువాదాలు, వ్యాస సంపుటాలు, భాషా గ్రంథాలు కలిపి నలభై పుస్తకాలు వెలువరించారు. వీటిలో భాషా నేపథ్యంగా ఉన్న పుస్తకాలు పది ఉన్నాయి. నలిమెల భాస్కర్ సప్తతి సందర్భంగా వారి భాషా కృషిని అభిప్రాయాలను తెలుసుకునే ఉద్దేశ్యంతో జరిపిన సంభాషణ ఇది. మీరు పద్నాలుగు భాషలు నేర్చుకోవడం వెనుక ఉన్న కృషిని వివరిస్తారా? మొదలు బాలాజీ పబ్లికేషన్స్ చెన్నై వారి 30 రోజుల్లో ఫలానా భాష నేర్చుకోండి పుస్తకాలతో ప్రారంభించాను. తర్వాత, ఆయా మాతృభాషీయులకు ఆంగ్లం నేర్పే పుస్తక మహల్ ఢిల్లీ వారి రెపిడెక్స్ పుస్తకాలని ఆశ్రయించాను. అయితే రెపిడెక్స్‌లోని ఆంగ్లంతో నేను ఆయా భారతీయ భాషలు అటు నుంచి ఇటు నేర్చుకున్నాను. ఆ తర్వాత డాల్టన్ పబ్లికేషన్స్ చెన్నై నుంచి వచ్చే అన్ని భాషల చందమామల్ని అందుకున్నాను. అలాగే చంపక్ బాలల పత్రిక ద్వారా భాషా పరిమళాలు ఆఘ్రాణించాను. ఇదంతా పఠనం. కానీ శ్రవణం కూడా కావాలి కదా! ఢిల్లీ ఆకాశవాణి కేంద్ర వార్తలు అన్ని భాషల్లో వినేవాడిని. దాదాపు దేశమంతా తిరిగాను అదో పెద్ద కథ.తెలంగాణ పదకోశంతో పాటు తెలంగాణ భాష దేశ్య, సంస్కృత, తమిళ, క్రియా పదాలు పుస్తకాలు రాసిన మీరు తెలంగాణ తెలుగుదనం కాపాడుకోవడానికి ఏ సూచనలు చేస్తారు? తెలంగాణ తెలుగైనా మరొకటైనా రక్షించుకోవాలంటే ముందుగా ఆ భాషా పదాలు, పదబంధాలు, జాతీయాలు, సామెతలు అన్నింటినీ నమోదు చేసుకోవాలి. భాషా చరిత్ర రాసుకోవాలి. వ్యాకరణం రచించాలి. రాష్ట్రం ఏర్పాటు ఐన తర్వాత కొంతవరకు సాహిత్య చరిత్ర నిర్మాణం జరిగింది. కొంత మేరకు పదకోశాలు వచ్చాయి. అయితే పూర్తిస్థాయి నిఘంటు నిర్మాణం గురించిన సోయి ఉండాలి. ఇక బోధనా భాషగా ఒకేసారి కాదుగాని, క్రమంగా ఒకటవ తరగతి నుండి ఓ ఐదారేళ్లలో ఆయా తరగతుల్లో ఇప్పుడున్న భాషకు బదులుగా తెలంగాణ భాషలోనే వాచక రచన జరగాలి. తెలంగాణ భాష అధికార భాషగా అన్ని రంగాల్లో అమలుకై ప్రయత్నించాలి.

### అరవై ఏళ్లుగా ఎవరూ సాహసించని 'తెలుగు క్రియా పదకోశం' పనిని మీరు ఎలా ప్రారంభించారు? దాని అవసరం ఏమిటి?

1962 వశ్వనాథ సత్యనారయణ, మరుపూరు కోదండరామిరెడ్డి, యశోదా రెడ్డి మొదలైన వారు కలిసి, 'ఆంధ్ర క్రియా స్వరూప మణి దీపిక' పేరుతో ఓ క్రియా నిఘంటువు వేశారు. అది గొప్ప కృషి. అయితే, ఈ 60 ఏళ్ల కాలంలో ఆ నిఘంటువును పరివర్ధితం చేయాలన్న తలంపు ఎవరికీ రాకపోవడం శోచనీయం. ఆచార్య రవ్వా శ్రీహరి తరం దాదాపు పోయింది, పోతోంది. ఓ ఐదారేళ్ళుగా ఓ పెద్దమనిషి తన పేరు చెప్పుకోకుండా అదేపనిగా ఉత్తరాలు రాస్తూ నన్ను ఆ పని చేయవలసిందిగా పురికొలుపుతున్నాడు. '%ఎతీశీశీస శీజవతీ%' అని ఉత్తరం చివర ప్రతిసారీ రాసి ముగిస్తాడు. నా ఒక్కడి వల్ల అది సాధ్యమయ్యే పని కాదు. అయినా ఎట్టకేలకు ఓ ఏడాది పాటు పనిచేద్దామని సాహసించాను. నా దగరున్న దాదాపు 30 నిఘంటువుల్లోని క్రియా పదాలన్నీ 'ఐ' వరకు తీసుకున్నాను. నాకు గుర్తుకొచ్చిన క్రియా పదాలు చేర్చాను. ఒక పదానికి పూర్వం చెప్పని అర్థఛాయలు సైతం నాకు తోచినవి చెప్పాను. ఆరోపాలు మాత్రం చేర్చలేదు. 'అ' నుండి 'ఐ' వరకు చేసేసరికి అనారోగ్యం పాలై అక్కడికి ఆపేశాను. బూర్ల వంటి తర్వాతి తరం అందుకుంటారన్న ఆశ ఉంది మరి! ఇక, దీని అవసరం ఏమిటంటే%-% ఈ అరవై ఏళ్ల వ్యవధిలో అనేక కొత్త వస్తువులు ఆవిష్కరించబడ్డాయి. చాలా సంఘటనలు చరిత్రలో నమోదయినాయి. వీటన్నింటిని అమ్మనుడి లోనికి తెచ్చుకోవాలి. లాగిన్ అవ్వడం, లాగ్ అవుట్ కావడం%-% ఇట్లా చాలా రాయణ, మరుపూరు కోదండరామిరెడ్డి, యశోదా రెడ్డి మొదలైన వారు కలిసి, 'ఆంధ్ర క్రియా స్వరూప మణి దీపిక' పేరుతో ఓ క్రియా నిఘంటువు వేశారు. అది గొప్ప కృషి. అయితే, ఈ 60 ఏళ్ల కాలంలో ఆ నిఘంటువును పరివర్ధితం చేయాలన్న తలంపు ఎవరికీ రాకపోవడం శోచనీయం. ఆచార్య రవ్వా శ్రీహరి తరం దాదాపు పోయింది, పోతోంది. ఓ ఐదారేళ్ళుగా ఓ పెద్దమనిషి తన పేరు చెప్పుకోకుండా అదేపనిగా ఉత్తరాలు రాస్తూ నన్ను ఆ పని చేయవలసిందిగా పురికొలుపుతున్నాడు. '%ఎతీశీశీస శీజవతీ%' అని ఉత్తరం చివర ప్రతిసారీ రాసి ముగిస్తాడు. నా ఒక్కడి వల్ల అది సాధ్యమయ్యే పని కాదు. అయినా ఎట్టకేలకు ఓ ఏడాది పాటు పనిచేద్దామని సాహసించాను. నా దగరున్న దాదాపు 30 నిఘంటువుల్లోని క్రియా పదాలన్నీ 'ఐ' వరకు తీసుకున్నాను. నాకు గుర్తుకొచ్చిన క్రియా పదాలు చేర్చాను. ఒక పదానికి పూర్వం చెప్పని అర్థఛాయలు సైతం నాకు తోచినవి చెప్పాను. ఆరోపాలు మాత్రం చేర్చలేదు. 'అ' నుండి 'ఐ' వరకు చేసేసరికి అనారోగ్యం పాలై అక్కడికి ఆపేశాను. బూర్ల వంటి తర్వాతి తరం అందుకుంటారన్న ఆశ ఉంది మరి! ఇక, దీని అవసరం ఏమిటంటే%-% ఈ అరవై ఏళ్ల వ్యవధిలో అనేక కొత్త వస్తువులు ఆవిష్కరించబడ్డాయి. చాలా సంఘటనలు చరిత్రలో నమోదయినాయి. వీటన్నింటిని అమ్మనుడి లోనికి తెచ్చుకోవాలి. లాగిన్ అవ్వడం, లాగ్ అవుట్ కావడం%-% ఇట్లా చాలా క్రియలను మాతృభాషలో చెప్పవచ్చా అన్నది ఆలోచించాలి. కాని పక్షంలో వాటినైనా నిఘంటువుల్లో చేర్చాలి కదా! గత ఆరు దశాబ్దుల్లో వేలకొద్దీ క్రియా పదాలు కొత్తవి వచ్చి ఉంటాయి. తెలుగు భాషలో ఉన్నన్ని మూల ధాతువులు ఏ ఇతర ద్రావిడ భాషల్లోనూ లేవని ఈ తరానికి ఎఱుక పరచడం కూడా ఈ కోశం ఉద్దేశం. అందుకే, వీలైనన్ని పర్యాయపదాలు ఇచ్చాను. క్రియలకు అర్థ వివరణ చేసేటప్పుడు మన భాషలోని దేశ్య క్రియల మీద దృష్టి పెడితే మనమందరం అబ్బుర పడిపోయే పద సంపద మన కళ్ళ ముందు కదలాడుతుంది.

# నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులకు జైలు శిక్ష

**కరపత్రం ప్రతినిధి నిజామాబాద్ క్రైమ్,మే 26 :**

నగరంలోని 1వ టౌన్ పరిధిలో మధ్య రాత్రి వ్యాపార సమయం దాటిన తర్వాత కూడా తమ వ్యాపార కార్యకలాపాలు కొనసాగించిన ఇద్దరికి జైలు శిక్ష విధించినట్లు వన్ టౌన్ ఎస్ఎచ్ఓ రఘుపతి తెలిపారు. నగరంలోని వీక్లీ బజార్ లోని రెయిన్ బో బార్ యజమాని చింతకాయల రాజేందర్, బోధన్ రోడ్డులోని వైష్ణవి టిఫిన్ సెంటర్ యజమాని గుండె రాజు రాత్రి సమయంలో నిర్ణీత సమయం తర్వాత కూడా తమ వ్యాపారాలు కొనసాగించారు. దీంతో వీరిని అరెస్ట్ చేసి స్పెషల్ సెకండ్ క్లాస్ జడ్జి ముందు హాజరు పరిచారు. జడ్జి వీరికి ఒక రోజుల జైలు శిక్ష విధించారు. కోర్టు ఉత్తర్వుల నిమిత్తం వీరిని జైలుకు తరలించారు.

# రానున్నమూడ్రోజులు భారీ వర్షాలు

## ఉభయ తెలుగు రాష్ట్రాలకు హెచ్చరిక

### - హైదరాబాద్‌లో భారీ వర్షంతో ట్రాఫిక్ కష్టాలు

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్,మే26..**

రానున్న మూడు రోజుల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. ఈ సంవత్సరం ముందుగానే వర్షాకాలం వచ్చింది. గత కొద్దిరోజుల నుంచి దేశ వ్యాప్తంగా వర్షాలు దంచి కొడుతున్నాయి. ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక, తెలుగు రాష్ట్రాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. 27,28,29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజమాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని తెలిపింది. ఈ అల్పపీడనం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజులు వర్షాలు పడతాయని వెల్లడించింది. అంతేకాదు.. ఈ నెల 27వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని స్పష్టం చేసింది. 29వ తేదీలోగా అల్పపీడనం బలపడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో మే చివరి వారంలో దక్షిణ భారత దేశంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంది. ఆంధ్రప్రదేశ్ మీద ఈ అల్పపీడన ప్రభావం పడనుంది. ఇక, మే 26, 27, 28, 29 తేదీల్లో ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావారణ శాఖ తెలిపింది. కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే మహా నగరం హైదరాబాద్‌లో సోమవారం భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, మాదాపూర్, మణికొండ, మెహిదీపట్నం, టోలిచౌకీ, మాసబ్‌ట్యాంక్, నాంపల్లిలో వర్షం పడింది.వర్షం కారణంగా ఐటీ కారిడార్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ జామ్ కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక, ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజమాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

# మళ్లీ కరోనా కలవరం.. ఢిల్లీలో 104 క్రియాశీల కేసులు.. మొదటిస్థానంలో కేరళ

మొదటిపేజీ తరువాయి

దేశంలో మరోసారి కరోనావైరస్ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. ఢిల్లీలో ప్రస్తుతం 104 మంది వైరస్‌తో బాధపడుతున్నారు. ఒక వారంలోనే 99 మంది దీని బారినపడటం ఆందోళన కలిగిస్తోంది. కేరళలో కేసుల సంఖ్య 400 దాటింది. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 1009గా ఉండగా.. వారం వ్యవధిలో 750 మందికి కొత్తగా కరోనా సోకిందని సోమవారం ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

ఇటీవల ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీవల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు వెల్లడించారు. అవే ఉపరకాలను భారత్‌లో గుర్తించినట్లు ఇటీవల ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం గత వారం వెల్లడించిన సంగతి తెలిసిందే.

రాష్ట్రాల వారీగా కొవిడ్ కేసులు ఇలా..

కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం రాష్ట్రాల వారీగా కొవిడ్ కేసులు ఇలా ఉన్నాయి. కేరళలో అత్యధికంగా 430 క్రియాశీల కేసులు ఉండగా.. మహారాష్ట్ర (209), ఢిల్లీ (104), గుజరాత్ (83), తమిళనాడు (69), కర్ణాటక (47), ఉత్తరప్రదేశ్ (15), రాజస్థాన్ (13), పశ్చిమబెంగాల్ 12, పుదుచ్చేరి 9, హరియాణా 9, ఏపీ 4, మధ్యప్రదేశ్ 2, తెలంగాణ, గోవా, ఛత్తీస్‌గఢ్‌లలో ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. తాజాగా బిహార్‌లో ఒక కేసు నమోదైనట్లు సమాచారం. అయితే, కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీవల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపిన సంగతి తెలిసిందే.

# ఆర్మీ ఉద్యోగినంటూ సైబర్ మోసం.. రూ.1.30లక్షలు నష్టపోయిన మహిళ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఆన్‌లైన్‌లో వస్తువులు కొనే క్రమంలో ఓ మహిళ రూ. 1.30 లక్షలు పోగొట్టుకున్నారు. ఫర్నిచర్ అమ్ముతున్నట్లు క్వికర్‌లో వచ్చిన పోస్టుకు ఆమె స్పందించి మొబైల్ నంబర్‌ను ఆన్‌లైన్‌లో పెట్టారు. ఆర్మీ అధికారినంటూ ఓ మోసగాడు ఆమెను సంప్రదించాడు. ముందస్తుగా 20 శాతం డబ్బు చెల్లిస్తే వస్తువులు డెలివరీ చేస్తానని చెప్పాడు. ఫర్నిచర్‌తోపాటు ల్యాప్‌టాప్, వేరే వస్తువులు విక్రయిస్తానని జీఎస్టీ పేరుతో మొత్తం రూ.1.30లక్షలు కాజేశాడు. మోసపోయానని గ్రహించిన బాధితురాలు హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఈపీఎఫ్ వడ్డీ జమయ్యేది ఎప్పుడు? ఆలస్యం వల్ల ప్రయోజనం కోల్పోతామా?




ఈపీఎఫ్ నిల్వలపై వడ్డీని కేంద్రం తాజాగా ఖరారు చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి 8.25 శాతం వడ్డీని నోటిఫై చేసింది. అయితే, వడ్డీ ఆయా ఖాతాల్లో జమ కావడానికి ఇంకా కొంత సమయం పడుతుంది. మరి ఈ ఆలస్యం మూలంగా ప్రయోజనం కోల్పోతామా?

గడిచిన ఆర్థిక సంవత్సరానికి (2024-25) సంబంధించి ఈపీఎఫ్ఓ ట్రస్టీస్ బోర్డు 8.25 శాతం వడ్డీని ఈ ఏడాది ఫిబ్రవరిలో కేంద్రానికి సిఫార్సు చేసింది. దాదాపు మూడు నెలల తర్వాత మే 24న అదే వడ్డీని కేంద్రం నోటిఫై చేసింది. ఈ వడ్డీని 7 కోట్ల మంది ఖాతాల్లో జమ చేస్తారు. ఎప్పుడు జమయ్యేది మాత్రం వెల్లడించలేదు. కొన్ని వారాల సమయం పట్టొచ్చని నిపుణులు చెబుతున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కొన్ని సాంకేతిక కారణాల వల్ల వడ్డీ ఆగస్టు- సెప్టెంబర్ మధ్య జమ అయ్యింది. ఈ సారి అంత ఆలస్యం కాకపోయినా మరికొన్ని రోజులైతే మాత్రం పట్టొచ్చని పేర్కొంటున్నారు.

### ప్రయోజనం కోల్పోతామా?

ఆర్థిక సంవత్సరం పూర్తయ్యి దాదాపు రెండు నెలలు దాటినా వడ్డీని జమ చేయకపోవడం పట్ల కొందరు సామాజిక మాధ్యమాల వేదికగా అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటైజేషన్ కాలంలో కూడా వడ్డీ జమ ఇంత ఆలస్యమా అంటూ పోస్టులు పెడుతున్నారు. ఆలస్యం వల్ల ఆ మేర చక్రవడ్డీ ప్రయోజనం కోల్పోతామన్న ఆందోళనలు కొందరిలో నెలకొన్నాయి. అలాంటి భయాలేవీ అక్కర్లేదంటోంది భవిష్య నిధి సంస్థ ఈపీఎఫ్ఓ స్కీమ్ 1952 లోని పారాగ్రాఫ్ 60ను ఉటంకిస్తోంది. దీని ప్రకారం.. నెలావారీ రన్నింగ్ బ్యాలెన్స్‌పై పీఎఫ్ వడ్డీ లెక్కింపు ఉంటుంది. ఆ మొత్తాన్ని ఆర్థిక సంవత్సర చివర్లో ఖాతాల్లో జమ చేస్తారు. ఇదే విషయాన్ని ఉదాహరణతో చూద్దాం.. మీరో బ్యాంకులో ఓ లక్ష రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారనుకుందాం. సంవత్సరానికి 10 శాతం వడ్డీ అనుకుంటే.. ఏడాది తర్వాత వడ్డీ రూపంలో రూ.10 వేలు అదనంగా అసలుతో కలుస్తుంది. అంటే మొత్తం రూ.1.10 లక్షలు అవుతుంది. ఇక్కడ వడ్డీని వార్షిక ప్రాతిపదికన లెక్కిస్తారు. కాబట్టి ఆపై ఏడాది నుంచి ఆ మొత్తానికి వడ్డీ అందుతుంది.

ఈపీఎఫ్ విషయంలో అలా కాదు. ఏ నెలకానెల వడ్డీ లెక్కించి ఆర్థిక సంవత్సరం చివర్లో జమ చేస్తారు. ఆ ఏడాదిలో ఓపెనింగ్ బ్యాలెన్స్ ఒక లక్ష రూపాయలనుకుందాం. దానికి ప్రతినెలా రూ.3500 చొప్పున (ఉద్యోగి వాటాం యజమాని వాటా) జమ అవుతుందనుకుంటే ఆ నెలకు క్లోజింగ్ బ్యాలెన్స్ రూ.1,03,500 అవుతుంది. వార్షిక వడ్డీ రేటు (8.25%)ను 12తో భాగిస్తే రూ.687.50 వడ్డీ వస్తుంది. (1,00,000 ఐ 8.25)/(100 ఐ 12) = 687.50). ఇలా ప్రతి నెలా క్లోజింగ్ బ్యాలెన్స్ ఆధారంగా వడ్డీని లెక్కించి ఏడాది చివర్లో అసలుతో కలుపుతారు. కాబట్టి వడ్డీ జమ ఆలస్యం అవ్వడం వల్ల ప్రయోజనం కోల్పోవడమంటూ జరగదు.

పేరా 60 ఏం చెబుతోంది?

ఆర్థిక సంవత్సరం మొదటి తేదీ నుంచి ఆ ఏడాది చివరి తేదీ వరకు ఏ నెలకు ఆ నెల వడ్డీని గణిస్తారు. నెల నెలా లెక్కించినప్పటికీ వడ్డీ మాత్రం ఏడాది చివర్లోనే జమ చేస్తారు. ఒకవేళ ఉపసంహరణలు ఉన్నా ఆ మేర వడ్డీ తగ్గుతుంది. అలాగే, నిలిచిపోయిన ఖాతాలకు ఈపీఎఫ్ఓ ఎలాంటి వడ్డీ చెల్లించదు. అంటే ఒకవేళ ఆర్థిక సంవత్సరం మధ్యలో అకౌంట్ ఇన్ యాక్టివ్‌గా మారితే అప్పటి నుంచి ఎలాంటి వడ్డీ రాదన్నమాట.

# కేబినెట్ విస్తరణకు.. రాహుల్ ఆమోదమే తరువాయి! రేపు (మే 27) పీసీసీ కార్యవర్గం ఖరారు

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉన్నాయి. కొత్తగా మంత్రివర్గంలో చోటుదక్కించుకునే ఆ లక్కీ సిక్స్ హ్యాండ్స్ ఎవరనే చర్చ నడుస్తోంది. రేసులో వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్ వెంకటస్వామి, రాజగోపాల్ రెడ్డి, పీ సుదర్శన్ రెడ్డి పేర్లు వినిపిస్తుండగా ప్రస్తుతం ఎమ్మెల్సీ, సినీనటి విజయశాంతి పేరు కూడా తెరమీదకు వచ్చింది. మున్నూరు కాపు సామాజిక వర్గం నుంచి తనకు కేటాయించాలని ఆమె అధినాయకత్వాన్ని కోరుతున్నట్టు సమాచారం.

మూడు రోజుల క్రితం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. ప్రధాన మంత్రి మోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయుగ్ సమావేశంలో పాల్గొన్నారు. తర్వాత రాష్ట్రానికి నిధులు రాబట్టేందుకు ప్రధాని, మంత్రులను కలుస్తున్నారు. నిన్న సాయంత్రం కాంగ్రెస్ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ని వీరు కలిశారు.

సుమారు గంట పాటు చర్చలు జరిపారు. పీసీసీ కార్యవర్గం కూర్పుపై చర్చించినట్లు సమాచారం. అయితే రాష్ట్ర కేబినెట్ పై ఇప్పటికే ఒక క్లారిటీ వచ్చినప్పటికీ రాహుల్ ఆమోద ముద్ర వేయాల్సి ఉంది. ఆయన వచ్చి ఫైనల్ చేస్తేనే లక్కీ సిక్స్ ఎవరనేది తేలుతుంది.

# మూడో రోజు ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్..

మొదటిపేజీ తరువాయి

బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ శాసనసభలో ఆమోదించిన బిల్లును కేంద్రానికి పంపిన నేపథ్యంలో రాష్ట్రానికి చెందిన బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు సోమవారం ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో సామాజిక న్యాయసదస్సు నిర్వహించబోతున్నారు. ఇందులో ముఖ్యమంత్రి పాల్గొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# తెలంగాణలో వాతావరణ పరిస్థితిపై ఐఎండీ ప్రకటన



మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రుతుపవనాల రాకతో తెలంగాణ వ్యాప్తంగా వాతావరణం చల్లబడింది. రాష్ట్రంలోని తాజా పరిస్థితులపై భారత వాతావరణ శాఖ ప్రకటన విడుదల చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజిగిరి, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, కుమరం భీమ్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లో సోమవారం రాత్రి 7 గంటల వరకు వర్షం కురిసే అవకాశమున్నట్లు ఐఎండీ పేర్కొంది.

### హైదరాబాద్‌లో వర్షం

ఉపరితల ద్రోణి కారణంగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఎస్ఆర్ నగర్, లింగంపల్లి, గచ్చిబౌలి, రాయదుర్గం తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది.

# తెలంగాణలో వాతావరణ పరిస్థితిపై ఐఎండీ ప్రకటన

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: రుతుపవనాల రాకతో తెలంగాణ వ్యాప్తంగా వాతావరణం చల్లబడింది. రాష్ట్రంలోని తాజా పరిస్థితులపై భారత వాతావరణ శాఖ ప్రకటన విడుదల చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజిగిరి, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, కుమరం భీమ్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లో సోమవారం రాత్రి 7 గంటల వరకు వర్షం కురిసే అవకాశమున్నట్లు ఐఎండీ పేర్కొంది.

### హైదరాబాద్‌లో వర్షం

ఉపరితల ద్రోణి కారణంగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఎస్ఆర్ నగర్, లింగంపల్లి, గచ్చిబౌలి, రాయదుర్గం తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది.

# ఒకట్రెండు రోజుల్లో టీపీపీసీ కార్యవర్గ ప్రకటన

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీ: ఒకట్రెండు రోజుల్లో టీపీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. సతీసమేతంగా రాహుల్‌ని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేబినెట్‌లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఉండాలని కోరినట్లు చెప్పారు. కేబినెట్ కూర్పుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని రాహుల్ చెప్పారన్నారు. రాష్ట్రానికి సంబంధించి కొన్ని విషయాలపై చర్చించినట్లు తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, జై బాపు, జై భీమ్ కార్యక్రమాల గురించి ఆయనకు వివరించినట్లు చెప్పారు.

# లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణను ప్రారంభించిన కలెక్టర్

– సద్వినియోగం చేసుకోవాలని హితవు...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

భూభారతి చట్టం అమలులో భాగంగా ఎంపిక చేసిన లైసెన్సుడ్ సర్వేయర్లకు సోమవారం నుండి శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో లైసెన్సుడ్ సర్వేయర్లు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. సర్వేయర్ల కొరతను అధిగమించేందుకు వీలుగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఐదు వేల మంది లైసెన్సుడ్ సర్వేయర్లను ఎంపిక చేసి, వారికి శిక్షణ అందించి అర్హత సాధించిన వారికి లైసెన్సులను జారీ చేయనుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత కలిగిన 300 మందిని శిక్షణ కోసం ఎంపిక చేశామని అన్నారు. 50 రోజుల పాటు వీరికి



భూముల సర్వేలో నిష్ణాతులు, అనుభవజ్ఞులైన వారిచే శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. భూభారతి చట్టంలో పొందుపర్చిన 5,7,8 సెక్షన్ ల ప్రకారం భూముల క్రయవిక్రయాలు, సక్సేషన్ వంటి వాటికి సంబంధించి క్షేత్రస్థాయిలో భూముల సర్వే జరిపి మ్యాప్ లను రూపొందించాల్సి ఉంటుందన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం ఉండకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వ్యవసాయ భూములకు కూడా సర్వే మ్యాప్ లను జతచేయాలని భూభారతి చట్టంలో పొందుపర్చిందని స్పష్టం చేశారు. ఈ మేరకు లైసెన్సుడ్ సర్వేయర్లు సర్వే జరిపి భూముల హద్దులు, సమగ్ర వివరాలతో సర్వే మ్యాప్ లను సమర్పిస్తే, వాటిని ప్రభుత్వ సర్వేయర్లు పరిశీలించి



ఆమోదించిన మీదట పట్టా పాస్ బుక్ కు జతచేయడం జరుగుతుందని తెలిపారు. పట్టా పాస్ బుక్కులు కలిగిన రైతులు ఎవరైనా సరే సర్వే మ్యాప్ కోసం దరఖాస్తు చేసుకుని, లైసెన్సుడ్ సర్వేయర్లచే సర్వే చేయించుకోవచ్చని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతి భూమి పార్సిల్ కు ఆధార్ తరహాలో భూధార్ నెంబర్ ను కేటాయించనుందని, దీని కోసం కూడా లైసెన్సుడ్ సర్వేయర్ల సేవలు అవసరం అవుతాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శిక్షణ సందర్భంగా నేర్పించే అంశాలను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. లైసెన్స్ సర్వేయర్లకు గెట్టు, భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు



తదితర అంశాలపై థియరీ క్లాసులతో పాటు క్షేత్రస్థాయిలో చెయిన్ సర్వే, మ్యాప్ రీడింగ్ వంటి వాటి గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. భూ సంబంధిత సమస్యలలో అత్యధికంగా సర్వేతో ముడిపడిన అంశాలే ఎక్కువగా ఉన్నందున లైసెన్సుడ్ సర్వేయర్లు చక్కగా సేవలందిస్తే, అనేక భూ సమస్యల దరఖాస్తులు పరిష్కారం అవుతాయని, తద్వారా భూ వివాదాలకు తావు లేకుండా చేయాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుందని అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ఏమాత్రం సంశయానికి లోను కాకుండా వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు. 50 రోజుల పని దినాలలో కొనసాగే శిక్షణ కార్యక్రమాన్ని



సంబంధిత అధికారులతో పాటు తాను కూడా ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షిస్తానని అన్నారు. భూభారతి చట్టం గురించి అవగాహన ఏర్పర్చుకుని, భూముల సర్వే విధానాన్ని సమగ్రంగా నేర్చుకుంటే లైసెన్సుడ్ సర్వేయర్ గా చక్కటి ఆదాయ వనరులను పొందవచ్చని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జూలై 28,29 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వం పరీక్షను నిర్వహిస్తుందని, ఈ పరీక్షలో ఉత్తీర్ణులు అయిన లైసెన్సుడ్ సర్వేయర్లుగా ప్రభుత్వం గుర్తింపు పత్రాలను జారీ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, ఇన్స్పెక్టర్ కిషన్, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంపూర్ణ అక్షరాస్యత సాధనకై సమిష్టిగా కృషి చేయాలి







– కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
– ఇందూరు అక్షర లక్ష్మి'యాప్ ను ఆవిష్కరించిన జిల్లా పాలనాధికారి...
– రాష్ట్రంలోనే తొలిసారిగా యాప్ రూపకల్పన...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

నిజామాబాద్ ను సంపూర్ణ అక్షరాస్యత కలిగిన జిల్లాగా తీర్చిదిద్దేందుకు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమిష్టిగా, అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. స్వయం సహాయక సంఘాలలోని ప్రతి సభ్యురాలి విద్యార్హతలు గుర్తిస్తూ, నిరక్షరాస్యులుగా ఉన్న వారికి చదవడం, రాయడం నేర్పించాలనే బృహత్తర సంకల్పంతో రాష్ట్రంలోనే తొలిసారిగా సెర్ప్, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, సమగ్ర శిక్ష, వయోజన విద్యా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఇందూరు అక్షరలక్ష్మి' పేరుతో రూపొందించిన యాప్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం ఐడీఓసీ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ఆవిష్కరించారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనే లక్ష్యంగా



యాప్ ను రూపొందించడం పట్ల కలెక్టర్ సంబంధిత అధికారులను అభినందించారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలలో సుమారు 3.40 లక్షల మంది సభ్యులు కొనసాగుతున్నారని కలెక్టర్ గుర్తు చేశారు. ఇందూరు అక్షర లక్ష్మి యాప్ ద్వారా సీ.సీలు, వీ.ఓ.ఏ ల సహాయంతో ప్రతి ఎస్.హెచ్.జీ సభ్యురాలి విద్యా సంబంధిత వివరాలను సేకరించి యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. నిరక్షరాస్యులుగా గుర్తించబడిన వారికి అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామాల్లో అక్షరాస్యతా కేంద్రాలను ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా పదవ తరగతి లోపు చదువుకున్న

వారిని ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి పరీక్షలు రాయించడం, ఎస్ ఎస్ సి ఉత్తీర్ణులైన వారిని ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాయించడం జరుగుతుందని తెలిపారు. గణాంకాల ప్రకారం జిల్లాలో మహిళల అక్షరాస్యత 55 శాతంగా ఉందని, సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమం అమలు ద్వారా నూటికి నూరు శాతం మహిళా అక్షరాస్యత సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. నిర్ణీత కాల వ్యవధిని నిర్దేశించుకుని, లక్ష్య సాధన కోసం అంకిత భావంతో కలిసి కట్టుగా కృషి చేయాలని హితవు పలికారు. 2026 మార్చి నెలలో జరిగే ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల సమయం నాటికి స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులను ఓపెన్ ఎగ్జామ్స్ కు సన్నద్ధం అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. సంపూర్ణ అక్షరాస్యత సాధన కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయాగౌడ్, ఏ.పీ.డీ రవీందర్, డీఈఓ అశోక్, డీడబ్ల్యూఓ రసూల్ బీ, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, వయోజన విద్యా సంయుక్త సంచాలకులు గోవింద్ రావు, స్వయం సహాయక మహిళా సమాఖ్య ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్ ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు.



కరపత్రం ప్రతినిధి బోధన్ మే 26..

నిజామాబాద్ సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు సోమవారం బోధన్ పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ ప్రాంగణంలో ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రయాణికులకు, ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాటకాలు, పాటల రూపంలో వివిధ సామాజిక అంశాలపై విలువైన సందేశాలను ప్రజలకు అందించారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఆటో డ్రైవర్లు ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్ల రాదని ట్రాఫిక్ సీఐ సూచించారు. యువత ఆన్లైన్ మోసాల బారిన ఎక్కువగా పడుతున్నారని సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలని ఏదైనా మోసానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు ప్రయాణికులు, ప్రజలు పాల్గొన్నారు.

# అనుమతి లేని పాఠశాలలలో తమ పిల్లలను చేర్పించవద్దు...

– టీజీవీపీ నాయకులు..



కరపత్రం ప్రతినిధి బోధన్ టౌన్,మే 26 :

అనుమతి లేని పాఠశాలలలో తమ పిల్లలను చేర్పించవద్దని విద్యార్థుల తల్లితండ్రులను టిజీవిపీ నాయకులు కోరారు. అనుమతి లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం బోధన్ మండల విద్యాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సంద్భంగా తెలంగాణ విద్యార్థి పరిషద్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మిసాలే నాగేష్ మాట్లాడుతూ బోధన్ లో రికాగ్నేషన్ లేని ప్రైవేటు పాఠశాలల చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పాఠశాల యాజమాన్యాలు గ్రామాలకు వెళ్లి అడ్మిషన్ లకు తిరుగుతున్నాయని, విద్యార్థుల తల్లితండ్రులు గమనించి గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించవద్దని కోరారు. ప్రభుత్వ అనుమతి పొందని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయకుంటే ఉద్యమిస్తాం

– బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయని పక్షంలో ఉద్యమిస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి అన్నారు. మొలకెత్తిన ధాన్యాన్ని ప్రదర్శిస్తూ నాయకులు, రైతులతో కలిసి సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దినేశ్ మాట్లాడుతూ, రైతన్నల బాధలు ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. జిల్లాలో ఇప్పటి వరకు 8.60లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా, ఇంకా 3లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం రోడ్లపైనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షానికి ధాన్యం మొలకెత్తుతోందని అన్నారు. "రైతన్న పండించిన మొల్కత్తు వడ్లను తీసుకోకపోవడం వల్ల రైతులు ఆర్థికంగా తీవ్రంగా



నష్టపోతున్నారు. ప్రభుత్వం చేతులెత్తేయడం మానుకుని, తక్షణమే వడ్లను కొనుగోలు చేయాలి. లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం" అని దినేష్ పటేల్ హెచ్చరించారు. "వడ్లు పండింది, కానీ అమ్ముకునే ఆశ లేదు. దారి లేదన్న భావనలో ఉన్నాం. ప్రభుత్వానికి గిట్టుబాటు ధర లక్ష్యం కాదు, రైతన్న జీవితం విలువలేనిదా?" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమం లో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతుల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్ కర్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి హరీశ్ రెడ్డి, శంకర రెడ్డి, నాయిడి రాజన్న, జనార్దన్ రెడ్డి, బొబ్బిలి వేణుగోపాల్, గిరి, అమందు విజయ్ కృష్ణ, శివునూరి భాస్కర్, శ్రీధర్ గుప్తా, మఠం పవన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 106 ఫిర్యాదులు

కరపత్రం ప్రతినిధి నిజామాబాద్ కలెక్టరేట్,మే 26 :

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 106 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీలు రాజావెంకట్ రెడ్డి, శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.







# ప్రైవేట్ ఆసుపత్రులలో పోలీస్,వైద్య ఆరోగ్యశాఖ,అగ్నిమాపక శాఖ సంయుక్త తనిఖీలు

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి



ప్రభుత్వ ఆదేశాల మేరకు అగ్నిప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల పట్ల హాస్పిటళ్లలో భద్రతా చర్యల అమలును పరిశీలించేందుకు సంయుక్త బృందం తనిఖీలు చేపట్టింది. తెలంగాణలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక శాఖలు సోమవారం ప్రైవేట్ ఆసుపత్రులలో తనిఖీలు చేపట్టాయి. ప్రుడెన్స్ హాస్పిటల్, తక్ష్ హాస్పిటల్, మెడికవర్ హాస్పిటల్ లో బృందం ప్రతి హాస్పిటల్ లో, చెక్ లీస్ట్ ఆధారంగా పరిశీలనలు జరిపింది. తనిఖీల్లో కొన్ని లోపాలు గుర్తించబడ్డాయి. ముఖ్యంగా అగ్నిప్రమాద నివారణ పరికరాల నిర్వహణ, అత్యవసర నిష్క్రమణ మార్గాల నిర్దిష్టత, సిబ్బంది అవగాహనలో లోపాలు ఉన్నట్టు గుర్తించారు. ప్రైవేట్ ఆసుపత్రులలో గుర్తించిన లోపాలను తక్షణమే సరిచేసి, అగ్నిప్రమాద భద్రతా నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ నిర్వాహకులకు సూచించారు. నగర సిఐ శ్రీనివాస్ రాజు, అగ్నిమాపకశాఖ అధికారి పరమేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటి డియంహెచ్ఓ డాక్టర్ అంజన లు తనిఖీలు నిర్వహించారు.


# అక్రమ షెడ్డు నిర్మాణాలను అడ్డుకోండి....

## జిహెచ్ఎంసి ఆదాయాన్ని కాపాడండి.. జోనల్ కమిషనర్ కి వినతి

**కుత్బుల్లాపూర్, మే 26 కరపత్రం ప్రతినిధి**
కూకట్పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కి కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో చేపడుతున్న అక్రమ షెడ్డు నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేసిన స్థానిక ప్రజలు. ఈ మేరకు వారు 2024 సంవత్సరం నుండి ఇప్పటివరకు యదేచ్ఛగా జరుగుతున్న 5 భారీ అక్రమ షెడ్డు నిర్మాణాలను అడ్డుకొని జిహెచ్ఎంసి ఆదాయాన్ని కాపాడాలని పేర్కొన్నారు. 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని (ఐడిఏ జీడిమెట్ల ఫేస్ (త్రి)బీ దుర్గా కాలనీ, మోడీ బిల్డర్స్ ఎదురుగా గత రెండు సంవత్సరముల నుండి జిహెచ్ఎంసి నుండి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా చేపడుతున్న అక్రమ షెడ్డు నిర్మాణాలను అడ్డుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. 2024 సంవత్సరం నుండి అక్రమ షెడ్డు నిర్మాణ పనులు యదేచ్ఛగా జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అధికారులను ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చే జీతాలు తీసుకుంటూ, ప్రభుత్వ ఆదాయానికి




గండికోడుతూ చేపడుతున్న, అక్రమ షెడ్డు నిర్మాణాలకు ఆద్యం పోస్తున్నారని ఆరోపించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఎన్ఫోర్స్మెంట్ చాటున నోటీసులు అందజేసి, వసూళ్లకు పాల్పడుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు.



అందువల్లనే అక్రమ నిర్మాణాలను అడ్డుకొని జిహెచ్ఎంసి ఆదాయాన్ని కాపాడాల్సిన అధికారులు అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి జేబులు నింపుకుంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా పై స్థాయి అధికారులు తక్షణమే స్పందించి కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకొని జిహెచ్ఎంసి ఆదాయాన్ని కాపాడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీంతో వెంటనే స్పందించిన జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ సదరు షెడ్డు నిర్మాణాలను పరిశీలించి అక్రమ షెడ్డు నిర్మాణాలు అని తేలితే వాటిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఇటువంటివి మరలా పునరావృతం కాకుండా అక్రమ నిర్మాణదారులపై క్రిమినల్ కేసులు పెట్టి, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు...

# ఢయల్ యువర్ డి.యం



**గజ్వేల్ మే 26, కరపత్రం ప్రతినిధి**
డయల్ యువర్ డియం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు మంగళవారం ఉదయం 10:00 గంటల నుంచి 11:00 గంటల వరకు డిపో సలహాలు, ప్రయాణికుల సూచనలు పై 9959226270 నంబరు ఫోన్ చేయాలని సూచించారు ఈ అవకాశాన్ని ప్రజలు - వినియోగదారులు సద్వి‌ని యోగం చేసుకోవాలని డిపో మేనేజర్ పావన్ కోరారు.

## ఏసీపీ పురుషోత్తం రెడ్డి ఘనంగా వీడ్కోలు



**గజ్వేల్ మే 26,కరపత్రం ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి, బదిలీపై హైదరాబాద్ వెళుచుండగా సోమవారం గజ్వేల్ డివిజన్ అధికారులు సిబ్బంది మా విడ్కోల కార్యక్రమంలో భాగంగా ఏసీపీ పురుషోత్తం రెడ్డి ఘనంగా సన్మానించి ఆధ్వర్యంలో నిర్వహించిన విధుల గురించి నెమరు వేసుకొని ఏసీపి వెళ్లేటప్పుడు పూలు చల్లుకుంటూ వాహనం వద్దకు తీసుకొని వెళ్లి అభిమానాన్ని చాటిన గజ్వేల్ డివిజన్ పోలీసులు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, తొగుట సిఐ లతీఫ్, గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, గజ్వేల్ అడిషనల్ సీఐ ముత్యం రాజు, గజ్వేల్ డివిజన్ ఎస్ఐలు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# "గ్యాస్పల్ చర్చ్ ను ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి ..



**ఉప్పల్ మే25 కరపత్రం ప్రతినిధి**
ఉప్పల్ శాంతి నగర్ లో నూతనంగా నిర్మించిన గ్యాస్పల్ చర్చ్ ను ప్రారంభించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రపంచ దేశాలకు చెందిన దేవుడు యేసు ప్రభువు అని పరమేశ్వర్ రెడ్డి గారు అన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవుని



సందేశం మనకు ఎల్లప్పుడూ మంచిని బోధించడానికే క్రీస్తు వాక్యం ఉందని, మనిషి సన్మార్గంలో నడిచే విధంగా బైబిల్ బోధిస్తుందన్నరు. ఇక్కడ చర్చ్ నిర్మించడం మనందరికీ ఆశీర్వాదకరమని అన్నారు. అన్ని మతాలను గౌరవించి ఎవరి దేవుడిని వారు స్వేచ్ఛగా, భక్తి శ్రద్ధలతో ఆరాధించే



వాతావరణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనకు కల్పించారని అన్నారు. కార్యక్రమంలో గ్యాసపాల్ చేర్చి పాస్టర్ దైవజనులు రవికుమార్ ,దైవజనులు తిక్క శుశిరాజు ,అల్వాలా జైరాజు ,తిక్క ప్రకాష్ అల్వాలా భాస్కర్ ఇజాకు డ్యాని డేవిడ్ అలుగుల అనీల్ కుమార్ జనగాం రామకృష్ణ, నోముల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రాన్స్ అధ్యక్షుడి చెంపపై కొట్టిన భార్య!

**అంతర్జాతీయ న్యూస్ మే25 కరపత్రం ప్రతినిధి**
ఫ్రాన్స్ అధ్యఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌కు చేదు అనుభవం ఎదురైంది. వియత్నాం పర్యటనలో భాగంగా అక్కడికి చేరుకున్నాక విమానం దిగుతున్న సమయంలో ఇమ్మాన్యుయేల్ చెంపపై ఆయన సతీమణి బ్రిగ్గెట్ మెక్రాన్ కొట్టారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది....



## సినీ సంగీత గాన మాధురి కార్యక్రమంలో మంగళగిరి సిద్ధ వైద్యులు ,



- గ్రాండ్ మాస్టర్ రెడ్ బెల్ట్ జి.వెంకట నరసయ్య కు ఘన సన్మానం.
- సినీ సంగీత ప్రేక్షకులను అలరించిన గాన మాధురి

**ఖమ్మం మే25 కరపత్రం ప్రతినిధి**
ఎస్కే అంజాద్ పాషా కల్చరర్ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి భక్త రామదాస్ కళాక్షేత్రంలో తెలుగు , హిందీ మధుర గీతాల సినీ సంగీత గాన మాధురి కార్యక్రమంలో మంగళగిరి సిద్ధ వైద్యులు , గ్రాండ్ మాస్టర్ రెడ్ బెల్ట్ జి.వెంకట నరసయ్య ను ఘనంగా శాలువాలతో సత్కరించారు . అనంతరం గాయని గాయకులు అంజాద్ పాషా , జనార్ధన్ రావు , జాఫర్ , గణపతి రాజు , ప్రకాష్ , వ్యాఖ్యత జీ.రవీందర్ , మాలతీ నాయుడు , కీర్తన , ఝూన్సీ తదితరులు ఆలపించి గాన మాధురి ప్రేక్షకులను అలరించి ఆకట్టుకున్నారు .

# గజ్వేల్ డివిజన్ నూతన ఏసిపి గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. నర్సింలు

**గజ్వేల్ మే 26, కరపత్రం ప్రతినిధి**
గజ్వేల్ డివిజన్ నూతన ఏసిపి గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. నర్సింలు, సోమవారం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ అభినందించి గజ్వేల్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని సూచించారు. మరియు గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలని సూచించారు. మరియు అసాంఘిక కార్యక్రమాల జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా ఏర్పాటు



చేయడానికి కృషి చేయాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని తెలిపారు.ఎసిపి సార్ వ్యక్తిగత వివరాలు 1995 బ్యాచ్, ఎస్ఐగా ఉమ్మడి మహబూబ్ నగర్, జిల్లాలో పనిచేయడం జరిగింది.సీఐగా సైబరాబాద్, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాలలో పనిచేయడం జరిగింది.ఏసీపీగా ప్రమోషన్ పొంది అచ్చంపేట, వికారాబాద్, హైదరాబాద్ ఇంటలిజెన్స్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ హైదరాబాద్ పనిచేస్తూ బదిలీపై గజ్వేల్ ఏసీపీగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## 29న స్వరమాధురి సంగీత విభావరి

**ఖమ్మం మే25 కరపత్రం ప్రతినిధి**
నటరత్న ఎన్టీ రామారావు జయంతిని పురస్కరించుకొని ఈనెల 29న గురువారం సాయంత్రం ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ భవనం కళా వేదికగా స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి జరుగుతుందని అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమరావు , ఆరేపల్లి పున్నయ్య తెలిపారు . సోమవారం ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని వారు విడుదల చేశారు . సంగీత విభావరిలో ప్రముఖ గాయకులు అంతర్జాతీయ గాయని మాలతి , గాన విరాట్ పున్నయ్య , విలక్షణ గాయని స్వప్న , బహుగళ గాయకుడు శేఖర్ బాబు , మధుర గాయని కీర్తన , గాన కిరీటి ఇశ్రాయేలు , మోజీలక్ష్మణ్ , ఝూన్సీ , పావని తమ గీతాలతో అలరించనున్నారని వివరించారు . ఈ కార్యక్రమంలో పురుషోత్తమరావు , పున్నయ్య , విద్యాసాగర్ , శేఖర్ బాబు పాల్గొన్నారు .





# ఫర్టిలైజర్ షాపులు తనిఖీలు

- నఖిలి విత్తనాలు అమ్మినచో పిడి చట్టం ద్వార కేసులు నమోదు చేసి శిక్షించ బడతారు
- అధిక ధరలకు విత్తనాల, ఎరువుల అమ్మినచో కేసులు నమోదు చేయడం జరుగుతుంది

**గజ్వేల్ మే 26, కరపత్రం ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం , లో శ్రీ వెంకటేశ్వర రైతు సేవా కేంద్రం, శ్రీ సాయి పర్టిలైజర్, శివగంగా పర్టిలైజర్ డీలర్ల షాపుల తనిఖీలు,ఎరువులు,విత్తనాల మరియు పురుగు మందుల,షాపులను స్థానిక ఎడిఎ గజ్వేల్, ఎఓ నాగరాజు సంయుక్తంగ తనిఖీలు చేయడం జరిగినది.విత్తనాలు,ఎరువుల, పురుగుల మందులు అమ్మె డీలర్లు.ప్రతి ఒక డీలర్లు విధిగ విత్తనాల, ఎరువుల,పరుగు మందుల లైసెన్స్ కల్గి ఉండవలేను. లైసన్స్ కల్గిన కంపనిల



విత్తనాలు,ఎరువుల, పురుగుల మందులను మాత్రమే అమ్మ వలయును.విత్తనాల, ఎరువుల ధరల పట్టిక షాపుల మందర రైతులకు అందుబాటులో ఉంచవలయును రైతులకు విత్తనాలు ఎరువులు పురుగుల మందులు కోన్నవేంటనే రశీదు తప్పని సరిగ ఇవ్వవలయును. రైతు సంతకాలు రశీదు నందు తప్పకుండ తీసూకోవలయును నఖిలి విత్తనాలు అమ్మినచో పిడి చట్టం ద్వార కేసులు నమోదు చేసి శిక్షించ బడతారు అధిక ధరలకు విత్తనాల,



ఎరువుల అమ్మినచో కేసులు నమోదు చేయడం జరుగుతుంది.స్టాకు రిజిష్టరు తప్పనిసరిగ రాయవలయును.కాలం చేల్లిన విత్తనాలు అమ్మినచో చట్టం ప్రకారం శిక్షించబడతారు.పాత స్టాకు ,వాలిడిటి లేని స్టాకు తీసివేయవలయును స్టాకు రిజిష్టర్ లో రోజువారి అమ్మకపు,నిల్వలను సరిగా నమోదు చేయవలెను ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఎఓ నాగరాజు ,డీలర్లు పాల్గొన్నారు.

## నీటి సరఫరాను రోజు విడిచి రోజు సరఫరా అయ్యేలా చర్యలు..

- నాగారం జేఏసీ సభ్యులు వేణు గోపాల్

**నాగారం,మే 26,కరపత్రం ప్రతినిధి**
నాగారం మున్సిపల్ పరిధి లో నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకుని నాగారం జెఎసి ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి ని నాగారం జేఏసీ ఆధ్వర్యంలో మాజేటి వేణు గోపాల్,రవీందర్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ -4 లో నివాసితులైన సభ్యులతో కలవడం జరిగింది.రవీంద్ర నగర్ కాలనీ రోడ్ నెంబర్ -




4 లోని ప్రజలకు నీటి ఎద్దడి సమస్య పై చర్చించడం జరిగింది. దానికి జేఏసీ సభ్యులు సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే నీటి సరఫరా కు సంబంధించిన తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.దీనితో పాటుగా నాగారం మునిసిపల్ ప్రజల తరఫున వేణుగోపాల్ రోజు విడిచి రోజు సరఫరా విషయంలో జనరల్ మేనేజ్ శ్రీనివాస్ రెడ్డి ని అడగడం జరిగింది.దానికి అధికారి సానుకూలంగా స్పందించి నాలుగు రోజులకు ఇచ్చే వాటర్ ని ప్రస్తుతం మూడు రోజుల కి సరఫరా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. స్థానిక కాలనీలలో ప్రయోగాత్మకంగా మూడో రోజు సరఫరాను అందివ్వడం జరుగుతోందని పేర్కొన్నారు.త్వరలోనే అన్ని కాలనీలకి మూడో రోజు నీళ్లు సరఫరాను కొనసాగించే విధంగా చర్యలు చేపడుతామని సుముఖత వ్యక్తం చేశారు.

## నైరుతి ఎఫెక్ట్.. కేరళ, తమిళనాడు అతలాకుతలం..

**కేరళ, తమిళనాడు మే25 కరపత్రం ప్రతినిధి**
నైరుతి రుతు పవనాలకు తోడు ఉపరితల ద్రోణి ప్రభావంతో దక్షిణాది రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు కేరళలో 11 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ ఇడుక్కి, ఎర్నాకుళం, తిరువనంతపురంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు స్తంభించిన జనజీవనం నిన్న రాత్రి నుంచి కోయంబత్తూరు, నీలగిరి జిల్లాల్లో కుండపోత వర్షం లోతట్టు ప్రాంతాలు జలమయం.
12

